## ప్రపంచ మాతృభాషా దినోత్సవ వేడుకలు.

అవనిగడ్డ,
21/02/2016.

అమ్మభాషలోని కమ్మదనాన్ని విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ప్రపంచ భాషా దినోత్సవాన్ని కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఏటువైన స్థానిక ఎస్.ఆర్.ఐ. విద్యాసంస్థలు నిర్వహించిన ప్రపంచ మాతృభాషా దినోత్సవ వేడుకలకు కళాశాల తెలుగు అధ్యాపకురాలు డా.. కె.వి. శాంతకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని, ఉపన్యసించడం జరిగింది.

డా.. కె.వి. శాంతకుమారి,
తెలుగు విభాగం.

1. Ch. Durga Bhavani [Ist B.com Gen]
2. D. Alekhya.. (Ist B.com Gen)
(3) K. Murali krishna Ist B.com (Gen)
4, ch. Balavardhi Ist B. Com (G)
5, ~~A. Sai~~ 1st B.com (G)
6. D. ganesh 1st B.com [G]
7. K. Harsha 1st B.com (C)
8. P. Tataiah Ist B.com (C)
9. G. Aanjaneyulu Ist B com (G)
10. ch. vijay Ist B.com (G)
11. M. Ajay Ist B com (C)
12. ch. Mahesh babu Ist Bcom (G)
13. P. Padmanabham Ist B.com (comp)

21/02/2016 PRAJA SAKTHI

# అమ్మభాషలోనే తియ్యదనం : కెప్టెన్ లక్ష్మి



మాట్లాడుతున్న కెప్టెన్ లక్ష్మి

ప్రజాశక్తి - అవనిగడ్డ

ప్రపంచంలో ఎన్నిబాషలున్నప్పటికీ తెలుగు బాషలోని మాధుర్యం, అమ్మబాషలోని తియ్యదనం మరి ఏ బాషలోనూ దొరకదని ఎన్ఆర్ఐ వికాస్ విద్యాసంస్థల డైరెక్టర్ సింహాద్రి కెప్టెన్‌లక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచ మాతృబాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రపంచీకరణ నేపధ్యంలో పరాయి బాషలపై మమకారంతో తెలుగు బాషను నిర్లక్ష్యం చేస్తున్నామన్నారు. ఇది జాతికి అంతమంచిది కాదన్నారు. ఎందరో మహానుభావులు కీర్తించి కొనియాడిన బాష తెలుగుబాషని, తెలుగును తేనేతోను, చెరుకురసంతోను పోల్చిన విషయాన్ని మర్చి పోరాదన్నారు. జ్ఞాన సముపార్జనకు ఆంగ్లబాష అవసరమే అయినప్పటికీ తెలుగుబాష పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. విద్యార్థులతో వివిధ కవులు, రచయితల వేషధారణలతో తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా పలు కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు సింహాద్రి పద్మ ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలుగుఅధ్యాపకురాలు కెవి శాంతకుమారి, ప్రభుత్వఉన్నతపాఠశాల తెలుగుపండిట్ సాయివేణుకుమార్, ప్రభుత్వ జూనియర్‌కళాశాల లెక్చరర్ పివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

21/02/16 SAKSHI

## ఘనంగా మాతృభాషా దినోత్సవం

అవనిగడ్డ : స్థానిక ఎన్ఆర్ఐ వికాస్ స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మూరి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు కళాశాలలకు, పాఠశాలలకు చెందిన తెలుగు, సంస్కృత ఉపాధ్యాయులు, అధ్యాపకులు హాజరై మాతృభాష ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. భరతమాత, తెలుగుతల్లి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ వెంకటేష్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పీబీ సుబ్బారావు, శాంతకుమారి, సింహాద్రి పద్మ, సాయిఫణికుమార్‌తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హమాలీలపై వేధింపులు అరికట్టాలి

మోపిదేవి:సివిల్ సప్లయీస్‌లో పనిచేసే హమాలీలపై వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీ చలో కలెక్టరేట్